క్లుప్తంగా

పాత పద్ధతిలో గుర్తింపు కార్డుల జారీకి వినతి

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మైలారం జంగయ్య



వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

షాద్‌నగర్: భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు పాత పద్ధతిలో గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆ సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు మైలారం జంగయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో సంఘం నాయకులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్మి కుడి వేలి ముద్రలు తీసుకొని గుర్తింపు కార్డులు జారీ చేసే నిబంధనను విధించిందని అన్నారు. ఈ నిబంధనను ప్రభుత్వం వెనక్కి తీసుకో వాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల పని స్వభావంతో వారి చేతి వేళ్లు అరుగుతుం టాయని అన్నారు. దీంతో కార్మికుల వేలి ముద్రలు సరిగా పడవన్నారు. ప్రభుత్వం వెం టనే ఈ నిబంధనను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, కృష్ణయ్య, హన్మం తు, యాదమ్మ, వందన, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరజవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కొందుర్గు: ప్రమాదవశాత్తు లోయలోపడి మృ తిచెందిన తిరుమల దేవునిపల్లికి చెందిన వీర జవాన్ చంద్రశేఖర్ కుటుంబానికి బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. గురువారం బీజేపీ నాయకులు గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం చంద్రశేఖర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీశైలం, భూపాల చారి, లక్ష్మీకాంత్ రెడ్డి, శంకర్, అశోక్, శ్రీనివాసు, పులిందర్ రెడ్డి, శ్రీను, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోండి

- చేవెళ్ల ఆర్డీవో సాయిరామ్
- బూత్ లెవల్ అధికారులకు ఓటరు నమోదుపై అవగాహన



ఓటరు నమోదు కిట్‌ను పంపిణీ చేస్తున్న ఆర్డీవో సాయిరామ్

మొయినాబాద్‌రూరల్: 18 సంవత్సరాలు నిం డిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరామ్ పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు, మండల అధికారులకు ఓటరు నమోదుపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26, 27న ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అదే విధంగా ఓటరు కార్డులో తప్పులు ఉంటే సరి చేసుకునే అవకాశం కల్పిం చామన్నారు. అనంతరం బూత్ లెవల్ అధి కారులకు ఓటరు కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గౌతమ్‌కుమార్, మండల అభివృద్ధి అధికారి సంధ్య, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఐలు పాండు, చంద్రకు మార్, తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు

చేవెళ్ల: రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. చేవె ళ్లలో నిర్వహించనున్న సభా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. గురువారం కేసారం, పలుగుట్ట, జాలగూడ గ్రామాలకుచెందిన బీఆ ర్‌ఎస్, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కేసారం సర్పంచ్ రమే శ్‌గౌడ్ ఆధ్వర్యంలో పి.శివారెడ్డి, చెన్నారెడ్డి, అనంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, బల్వం త్‌రెడ్డి, పాండు, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సీతారాంరెడ్డి, అర్జున్‌రెడ్డి, పోచయ్య, నర్సిం లు, రాంరెడ్డి, శ్రావణ్, రాజుగౌడ్, అంజయ్య, పాండు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వాజిద్, ఆగిరెడ్డి, డీవీఆర్, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, టేకుపల్లి శ్రీని వాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ సౌభాగ్య 'వరం'

నేడు వరలక్ష్మీ వ్రతం



షాబాద్‌లో వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు (ఫైల్)

షాబాద్: సౌభాగ్యం, కలకాలం వర్ధిల్లాలనే కోరికతో మహిళలు నిర్వహించే వ్రతం వరలక్ష్మీ వ్రతం. శ్రావణ మాసంలో జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోంది. ఈ నెలలో అమ్మ వారికి శ్రావణపూజలు చేస్తే తమ సౌభాగ్యం కలకాలం నిలుస్తుందని మహి ళల నమ్మకం. దోష శుద్ధికోసం శుద్ధలక్ష్మి, మోక్షం కోసం మోక్షలక్ష్మి, జయం కోసం జయలక్ష్మి, విద్యాప్రాప్తికి వరలక్ష్మీని పూజిస్తారు. శ్రావణ పౌర్ణ మికి ముందు వచ్చే వారమే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరి స్తారు. ఆ రోజు చేయలేనివారు శ్రావణమాసంలోని మిగిలిన శుక్రవారాల్లో కూడా నిర్వహిస్తారు. ఈ వ్రతానికి సంబంధించిన వివరాలు భవిష్యోత్తర పురాణంలో కనిపిస్తాయి.

సౌభాగ్య ప్రదాయిని..

స్త్రీలకు ఐదోతనం చేకూరుస్తూ ఆ ఇంట పుత్ర పౌత్రాది సంపదలను ప్రసాదించడం వరలక్ష్మీ వ్రత లక్ష్యమని శివుడు పార్వతీదేవికి వివరించాడనేది ప్రతీతి. ప్రత్యేకించి వరాలను ఇచ్చే దేవత కనుక ఈ వ్రతంలో లక్ష్మీమాతకు వరలక్ష్మీ అన్న పేరొచ్చింది. వ్రతం నాటి రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి అభ్యాంగన స్నానమాచరించాలి. శుభ్ర మైన వస్త్రాలను ధరించాలి. ఇంట్లో పూజ కోసం నిర్ణ యించిన స్థలాన్ని శుభ్రపరిచి వ్రత పీటను అమర్చా లి. బియ్యం పోసి కలశం పెట్టుకోవాలి. ఆ కలశం మీద కొబ్బరికాయ ఉంచుతారు. అన్ని పూజల్లాగే షడోపచారాలు ఉంటాయి. ఈ వ్రతంలో తోర గ్రం థి పూజలు ముఖ్యమైనవి. తొమ్మిది పోగులతో ఉన్న తోరణాన్ని తొమ్మిది ముడులు గ్రంథుల్లో వేసి, ఒక్కోక్క గ్రంథిలో ఒక్కో పుష్పాన్ని ఉంచి ముడివే యాలి. అలా సిద్ధం చేసిన తోరణం వరలక్ష్మీ అమ్మ వారికి ప్రతిరూపం.

వ్రత కథా విశేషం..

ఈ వ్రతంలో దైవభక్తితోపాటు ఒక సామాజిక అం శం కూడా ప్రస్ఫుటమవుతుంది. పూర్వం మగధ దేశంలో కుండినం అనే పట్టణం ఉండేది. అక్కడ చారుమతి అనే ఉత్తమ ఇల్లాలు నివసిస్తుండేది. భర్త, అత్తమామలను భక్తితో చూసుకునేది. ఆమె కుటుం బం పేదరికంతో బాధపడుతుండేది. మంచి మార్గం లో నడుచుకునే స్త్రీలంటే లక్ష్మీదేవికి ఎంతో ఇష్టం. అలాంటి వారిని అమ్మవారు కష్టాల నుంచి గట్టె క్కిస్తూ ఉంటుంది. చారుమతి మంచితనాన్ని గమ నించిన వరలక్ష్మీదేవి అనుగ్రహించాలనుకుంది. ఓ రోజు రాత్రి కలలో కనిపించి శ్రావణమాసంలో పౌర్ణ మికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేయమని చెప్పిందట. కలలో అమ్మవారు చెప్పిన విధంగా వ్రతానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసుకుని చుట్టుపక్కల ముత్తైదువులను పిలిచి వర లక్ష్మీ వ్రతాన్ని జరిపించింది. వ్రతం ముగిసిన తర్వాత అమ్మవారికి ప్రదక్షిణలు చేయగా ఒక్కో



ప్రదక్షణ చేస్తున్నప్పుడు ఆ స్త్రీల శరీరాలకు బం గారం ఆభరణం వచ్చి చేరిందట. ఈ విధంగా వ్రతం ప్రాచుర్యం పొందింది. దీంతో వరలక్ష్మీగా కీర్తికెక్కింది.

సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆయన పం పిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించేందు గాను ఈ నిధి ఉపయోగపడు తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల స్థాయిని పెం చడంతో పాటు, కొత్తగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం, అత్యాధునిక వసతులతో కూడిన నూతన ఆసుపత్రులను నిర్మించడం, బస్తీ దవాఖానాల ఏర్పాటుతో ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలను విస్తృతం చేస్తున్నారన్నారు. ఫరూఖ్‌నగ ర్‌లోని వివేకానంద కాలనీకి చెందిన కొక్కు వీరేశ్‌కు రూ.60వేలు, నెహ్రూనగర్ కాలనీకి చెందిన సునీల్ కుమార్‌కు రూ.44వేలు, పటేల్ రోడ్డుకు చెందిన కృ పావరంకు రూ.12వేలు చెక్కులను ఎమ్మెల్యే అంద జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, ఎంపీపీ ఖాజా ఇద్రీస్, వంకా యల నారాయణరెడ్డి, మన్నె నారాయణ, కౌన్సిలర్ జీటీ శ్రీనివాస్, పిల్లి శేఖర్, సర్పంచ్ రాఘవేంద ర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో నిర్మాణాల తొలగింపు



ఓ భవనం ముందు మెట్లను తొలగిస్తున్న అధికారులు

కొత్తూరు: పట్టణంలోని పెంజర్ల రోడ్డు విస్తరణలో భాగంగా గురువారం మున్సిపాలిటీ అధికారులు భవనాల ముందు ఉన్న రేకుల షెడ్లు, మెట్లను తొలగించారు. ఈ క్రమంలో పలువురు వ్యాపారులు అడ్డుకోగా వారికి స్థానిక నాయకులు మద్దతు ప్రక టించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ నేత కె. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా ఎవరికీ నష్టం లేకుండా పనులు చేపట్టాలని మున్సిపల్ అధి కారులను ఆయన కోరారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌ను వివరణ కోరగా పెంజర్ల రోడ్డులో ఇప్పటికే నిర్మించిన భవనాల ముందు అక్రమంగా వేసిన మెట్లు, రేకుల షెడ్లను తొలగిస్తున్నట్లు ఆయన చెప్పారు. రోడ్డు విస్తరణ పనులకు స్థానికులు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే యాదయ్యకు అభినందనలు



ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న బాసుపల్లి రాజు

శంకర్‌పల్లి: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు మూడో సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడం సంతో షకరమని శంకర్‌పల్లి బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బాసు పల్లి రాజు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ టికెట్ ఇచి ్చన సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే యాదయ్య నిరంతరం కృషి చేశారన్నారు. మరో సారి అవకాశం కల్పించడంతో నియోజక వర్గంలో మిగిలి పోయిన పనులతో పాటు మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో దొంతాన్‌పల్లి అధ్యక్షుడు బాసుపల్లి సంజీవ, చంద్రయ్య, ప్రశాంత్, షబీర్, భాస్కర్, అనిల్, అభిలాష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐ రామకృష్ణ బదిలీ



షాద్‌నగర్: షాద్‌నగర్ ఎక్సైజ్ సీఐ రామకృ ష్ణను ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేస్తూ గురువారం ఆశాఖ ఉన్నతా ధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో దూల్‌పేట నుంచి అంజనీకుమా ర్‌ను షాద్‌నగర్‌కు పంపించనున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ మణికంఠ



మాట్లాడుతున్న మణికంఠ

కొత్తూరు: విద్యారంగంలో సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఏబీవీపీ రాష్ట్ర కన్వీ నర్ మణికంఠ అన్నారు. కొత్తూరు పట్టణం లో గురువారం ఏర్పాటు చేసిన సంఘం సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా పలువురు విద్యార్థులతో సభ్యత్వం చేయించారు. అనంతరం ఆయనతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందడం లేదన్నారు. మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లుగా ఉపాధ్యా యులు లేరని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో విద్యారంగ సమస్యలపై మరింతగా ఉద్యమించనున్నట్లు వారు పేర్కొన్నారు. నరేష్‌చారి, శివకుమార్‌చారి, హర్షయాదవ్, నీలకంఠం, సందీప్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో సీఐ ప్రతాప్‌లింగం

సీఐ ప్రతాప్‌లింగం

షాద్‌నగర్: క్రీడల్లో గెలుపోటములు సహజమని షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాప్‌లింగం అన్నారు. గురువారం పట్టణంలోని మినీ స్టేడియంలో రాయ కంటి రమేశ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను సీఐ ప్రతాప్ లింగం ప్రారంభించి మాట్లాడారు. యువతకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమ న్నారు. ప్రతీ ఒక్కరు విధిగా క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. వారం దరూ ఇలాంటి వేదికల్లో తమ ప్రతిభను ప్రదర్శించ డానికి మంచి అవకాశమన్నారు. క్రీడలతో శరీరం దృఢంగా తయారవుతుందని అన్నారు. అదేవిధం గా శరీరం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుంద న్నారు. ప్రతీ క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని చాటాలని చెప్పారు. ఓటమి చెందిన వారు నిరు త్సాహ పడకుండా రెట్టించిన ఉత్సాహంతో ముం దుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహ కులు మున్నా, మతిన్, కేషు, లక్ష్మణ్, శివ తదిత రులు పాల్గొన్నారు.

బీజేపీ పటిష్టతకు కృషి

మంగళూరు ఎమ్మెల్యే వేద వ్యాస్ కామత్



బీజేపీలో చేరుతున్న బైరంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు

కొందుర్గు: గ్రామాల్లో బీజేపీ పటిష్టత కోసం ప్రతీ కార్యకర్త కృషిచేయాలని కర్ణాటకలోని మంగళూరు ఎమ్మెల్యే వేద వ్యాస్ కామత్ సూచించారు. గురు వారం కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటుచే సిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాల న్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదో ప్రశ్నించా లన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కుటుంబ పార్టీలని, బీజేపీయే ప్రజల పార్టీ అని చెప్పారు. ఈ పార్టీలో చాయ్ వాలా ప్రధానమంత్రి కావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ద్రౌపదిముర్ము, రామ్‌నాథ్ కోవింద్, అబ్దుల్ కలామ్ లాంటి వారిని దేశ అత్యు న్నత పదవి రాష్ట్రపతిగా ఎంపిక చేయడం బీజేపీ గొప్పతనమని అన్నారు. తెలంగాణలో ఇక దొరల పాలనకు చరమగీతం పాడాలని, తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని వేద వ్యాస్ కామత్ సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని బైరంపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీజే పీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో షాద్‌నగర్ నియోజక వర్గం కన్వీనర్ విజయ్‌కుమార్, మండలాధ్యక్షుడు శ్రీశైలం, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్ గౌడ్, భూపాలచారి, వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మయ్యగౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రభులింగం, సత్యనారాయణ, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులు కంప్యూటర్ సైన్స్‌లో రాణించాలి

కృశాల్ టెక్నాలజీ డైరెక్టర్ కృశాల్‌శర్మ

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ ఇంజ నీరింగ్‌లో రాణించాలని కృశాల్ టెక్నాలజీ డైరెక్టర్ కృశాల్‌శర్మ పేర్కొన్నారు. గురువారం హిమాయత్‌నగర్ సమీపంలోని విద్యాజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కం ప్యూటర్ సైన్స్ ఐఐటీ కరగ్‌పూర్, ఈ–సెల్‌తో కలిసి మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమ న్నారు. సామాజిక సమస్యలను పరిష్కరించడంలో డెటా అనా లసిస్ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. కంప్యూటర్‌సైన్స్ విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హెచ్‌వోడీ డాక్టర్ అరుణకుమారి, కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబారెడ్డి, డీన్ పద్మజ, అకాడమీ కోఆర్డినేటర్ జి.శ్రీ లత, సీనియర్ ఏవో ఆర్.వెంకటాచలం పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం తహసీల్దార్ బదిలీ

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం తహసీల్దార్ చంద్రకళ బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో అన్వర్ తహసీల్దార్‌గా గురువారం బాధ్యతలను స్వీకరించారు. చంద్రకళ డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి పొందడం, ప్రస్తుతం ఆ పోస్టులు ఖాళీ లేకపోవడం తో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లింది.

ఉద్దేశపూర్వకంగానే తొలగించారు


మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి



మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి

నందిగామ: అవినీతి అక్రమాలపై నిరంతరం ప్రశ్ని స్తున్నందుకే ఉద్దేశపూర్వకంగానే పదవి నుంచి తొల గించారని మేకగూడ మాజీ సర్పంచ్ పాండురంగా రెడ్డి ఆరోపించారు. మేకగూడలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పరిధిలోని కొన్ని పరిశ్రమలు విచక్షణ రహితంగా కాలుష్యాన్ని వెదజల్లుతుం డటంతో గ్రామస్తులు వ్యాధుల బారిన పడు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పరిశ్రమలు కుంటలను ఆక్రమించుకొని కట్టడాలు నిర్మిస్తున్నారని ఫిర్యాదులు చేసినా అధికారుల నుం చి స్పందన కరువైందన్నారు. ఈ క్రమంలో ఆయా పరిశ్రమలపై హైకోర్టులో పిటిషన్ వేశానని, దీంతో పాటు అధికార పార్టీ నేతల అవినీతి అక్రమాలను ఇటీవల బహిర్గతం చేయడంతో తనపై కక్ష కట్టారని ఆయన ఆరోపించారు. కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకొని తనను పదవి నుంచి తొలగించా రని, ఈ విషయంలో న్యాయపోరాటం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు

చేవెళ్ల: రాష్ట్ర క్యాబినేట్‌లోకి మంత్రిగా ప్రమాణస్వీ కారం చేసిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ప్రగతి భవ న్‌లో చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్, పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు. సర్పం చులు వెంకటేశంగుప్తా, జహంగీర్, ఎం. క్రిష్టారెడ్డి, రఘువీర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, బి.నర్సింలు, వై.క్రిష్ణ, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించండి

కేజీబీవీ వర్కర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలి రాధాకృష్ణ



షాద్‌నగర్: ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

షాద్‌నగర్: కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని కేజీబీవీ వర్కర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట కేజీబీవీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కేజీబీవీ విద్యాలయాల్లో నాన్ టీచింగ్ వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం బాధాకరమ న్నారు. తమకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలు చెల్లిస్తుండటంతో కుటుంబ పోషణ భారం గా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 15 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నామని తమను వెం టనే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వినతిపత్రం అందజేత

కేశంపేట: కేజీబీవీలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఏపీఓ, ఎమ్ఐఎస్, సీఆర్పీలు, పార్ట్‌టైం పీఈటీలను ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాలను అమలు చేయాలని కోరుతూ గురువారం తహసీల్దార్ అజీంఅలీ, ఎంపీడీఓ రవి చంద్రకుమార్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18ఏళ్లుగా 22వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తు న్నామని తమకు కనీస వేతనం లేక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నట్టు వారు అవేదన వ్యక్తం చేశారు. రామకృష్ణ, మల్లయ్య, సురేందర్, శ్రీశైలం, నక్షత్ర, అనిత, జ్యోతి, గౌసియాబేగం, జ్యోతి, ఖాజాబేగం, వరలక్ష్మీ, కవిత, తదితరులు పాల్గొ న్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: విద్యాశాఖ, సమగ్ర శిక్షణ అభియా న్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని కాంట్రాక్టు ఉద్యోగులు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు తహసీల్దార్ గౌతం, విద్యాధికారి వెంక టయ్యకు వినతిపత్రం అందజేశారు. మహేందర్, శ్రీలత, మల్లేశ్, అన్నపూర్ణ, గోపాల్, మల్లేశ, తదిత రులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..



చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మికి వినతి పత్రం అందిస్తున్న కార్మికులు

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న జవాన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్, వాటర్ మెన్ తదితర ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.